క్లుప్తంగా

15 నుంచి దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

చిట్యాల : పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయంలో ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నాగిరెడ్డి, ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, ఆలయ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవశర్మ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : రోడ్డు వెడల్పు పనుల కారణంగా నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ, జమ్మలగూడ, మాల్‌బౌలి, గిరకలబావి, స్టార్ ఫంక్షన్ హాల్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ శంకరయ్య తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎన్జీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్


నాగుల వేణు

రామగిరి(నల్లగొండ) : ఎన్జీ కళాశాలలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సబ్జెక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న నాగుల వేణుకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ లింబాద్రి పర్యవేక్షణలో యాదాద్రి భువనగిరి జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థలు–మహిళా సాధికారత అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను వేణు పీహెచ్‌డీ పట్టా పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, అధ్యాపకులు, సిబ్బంది శుక్రవారం వేణును ఘనంగా సన్మానించారు.

క్షయ వ్యాధి పరీక్షలు

నకిరేకల్ : ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని మెయిన్ సెంటర్‌లో శుక్రవారం క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దీప్తి, నాగలక్ష్మీ, వెంకటేశ్వర్లు, సిబ్బంది నర్సింహాచారి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

15న ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ

మర్రిగూడ : ఈ నెల 15న చండూరులో నిర్వహించనున్న ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడారు.

ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి శేఖర్

నాంపల్లి : బీజేపీ ఓబీసీ మోర్చా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి మండలంలోని మేళ్లవాయి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి శేఖర్ నియమితులయ్యారు. శుక్రవారం శేఖర్‌కు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా భవాని ప్రసాద్ నల్లగొండలో నియామక పత్రాన్ని అందజేశారు.

ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా రాజుగౌడ్



నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా నకిరేకల్‌కు చెందిన గునగంటి రాజుగౌడ్ నియామకమయ్యారు. శుక్రవారం రాజుగౌడ్‌కు జిల్లా అధ్యక్షుడు పరమేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రాజును యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండాల జలంధర్‌రెడ్డి అభినందించారు.

బూత్ కమిటీల ఎన్నిక

చిట్యాల : మండలంలోని పిట్టంపల్లి, ఆరెగూడెం, పెద్దకాపర్తి, వెలిమినేడు గ్రామాల బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీల సభ్యులను శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య యాదవ్, మండల ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పిట్టంపల్లి బూత్ కమిటీ ఇన్‌చార్జ్‌లుగా బండారు భరత్‌రెడ్డి, మెట్టు వెంకటేష్‌యాదవ్, ఆరెగూడెం బూత్ కమిటీ ఇన్‌చార్జ్‌లుగా జంజు రాజు, సిందే ఆంజనేయులు, పెద్దకాపర్తి బూత్ కమిటీ ఇన్‌చార్జ్‌లుగా తోటకూర లింగస్వామి, ఏర్పుల దామోదర్, ఓర్సు నర్సింహ, వెలిమినేడు బూత్ ఇన్‌చార్జ్‌లుగా బైకాని నాగరాజు, అర్రూరి ధనుంజయ్య, నాతి శ్రీను, సుర్కంటి మోహన్‌రెడ్డిలు ఎన్నికయ్యారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కేతేపల్లి : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శుక్రవారం కేతేపల్లి ఎంపీడీఓ లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతమళ్ల లూర్దు మారయ్య, చెవుగోని నాగయ్య, బొజ్జ హరిప్రసాద్, బట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అన్నప్రాసన

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మిర్యాల పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం చిన్నారుల తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా ఏఎమ్మార్పీ కాల్వలు

- కంపచెట్లు, పూడికతో నిండిన కాల్వలు
- దిగువకు సాఫీగా వెళ్లని నీరు
- ఆందోళనలో రైతులు, ప్రజలు


నకిరేకల్ శివారులో కంపచెట్లతో కమ్ముకుపోయిన ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ

నకిరేకల్ : రైతుల పంట పొలాలకు నీరందించే ఏఎమ్మార్పీ కాల్వలు కంపచెట్లతో కమ్ముకుపోవడంతో నీరు సాఫీగా దిగువకు పారక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగు నీటి వనరులు మెరుగుపరిచే లక్ష్యంతో నిర్మించిన ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు (ఎస్ఎల్‌బీసీ) ప్రధాన కాల్వ నిండా కంపచెట్లు నిండిపోవడంతో నీరు దిగువనకు సాఫీగా వెళ్లడం లేదు. ఫలితంగా ఈ కాల్వ కింద ఉన్న గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 136 కిలోమీటర్ల పొడవు ప్రవహించే ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వకు నకిరేకల్ మండలం చివరిగా ఉంది. పానగల్లు ఉదయ సముద్రం నుంచి నకిరేకల్ మండలంలోని నడిగూడెం వద్ద ఉన్న మూసీ రిజర్వాయర్‌లో ఏఎమ్మార్పీ కాల్వ కలుస్తుంది. ఈ కాల్వ చివరి ప్రాంతంగా ఉన్న నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి మండలాల్లో మొత్తం 30 వేల ఎకరాలకు ఈ కాల్వ ద్వారా సాగు నీరందించాల్సి ఉంది.

రూ.44 కోట్లతో కాల్వల నిర్మాణం

డీ–40 నుంచి చివరి డిస్ట్రిబ్యూటరీ డీ–55వరకు మొత్తం 16 డిస్ట్రిబ్యూటరీల ద్వారా నకిరేకల్ నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించాలనే లక్ష్యంతో ఏఎమ్మార్పీ కాల్వ నిర్మించారు. 12 ఏళ్లగా రూ.44 కోట్ల నిధులతో డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాల్వలు, పంట కాల్వలు నిర్మిస్తున్నా నేటికీ సగం ఆయకట్టుకు కూడా నేరుగా నీరందించలేని పరిస్థితి నెలకొంది. ఈ కాల్వ పరిధిలోని చెరువులు, కుంటలను నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లలో సమృద్ధిగా నీరుండి ఎక్కువ గ్రామాలకు పరోక్షంగా ఉపయోగపడుతుంది. పానగల్ ఉదయ సముద్రం నుంచి దిగువన ఉన్న ఏఎమ్మార్పీ కాల్వకు నీటిని విడుదల చేస్తుంటారు. ఇక్కడి నుంచి నీటి విడుదల చేసినప్పటికీ కాల్వలు పూడిక, కంపచెట్లతో నిండిపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధాన కాల్వ నుంచి ఆయా చెరువులకు కుంటలకు వెళ్లే డిస్ట్రిబ్యూటరీల పరిస్థితి మరీ అధ్వానంగా మారింది. కాల్వలో చెట్లు అల్లుకుపోవడంతో దిగువకు నీరు వెళ్లడం లేదు. అధికారులు స్పందించి కాల్వల్లో పెరిగిన కంపచెట్లను తొలగించాలని, అదేవిధంగా పూడిక తీయించాలని రైతులు కోరుతున్నారు.

కంపచెట్లు తొలగించాలి



ఏఎమ్మార్పీ కాల్వలో పెరిగిన కంపచెట్లను తొలగించాలి. కాల్వల నిండా చెట్లు పెరగడంతో నీరు విడుదల చేసిన సమయంలో దిగువకు నీరు సాఫీగా రావడం లేదు. ప్రధాన కాల్వలతోపాటు ప్రధాన కాల్వ నుంచి నీరు వెళ్లే డిస్ట్రిబ్యూటరీలపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కంపచెట్లు లేకుండా పూడిక తొలగించాలి.

– గున్నాల రవికుమార్, రైతు, నకిరేకల్

కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ లేదు

- ఎంపీ, బడుగుల లింగయ్య యాదవ్


చిట్యాల : మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, చిత్రంలో ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల : కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే గ్యారెంటీ లేదని, ఇక ఆ పార్టీ నాయకులు ఇచ్చే హామీలకు ఏం గ్యారెంటీ ఉంటుందని నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎంపీ, బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం చిట్యాల మున్సిపాలిటీ బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యుల ఎన్నిక సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగయ్య యాదవ్ మాట్లాడుతూ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీకి ఓటు వేయాల్సిందిగా చెబుతూ సాక్ష్యాధారాలతో దొరికిపోయాడని, అలాంటి విశ్వసనీయత లేని వ్యక్తి నకిరేకల్‌లో గత ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తిని ఎలా గెలిపిస్తాడని అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా నకిరేకల్ నియోజకవర్గంలో తాను చేపట్టిన ఉదయ సముద్రం, అయిటిపాముల ప్రాజెక్టు పనులను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు తానే చేసినట్లు మాజీ ఎమ్మెల్యే చెప్పుకోవడం తగదన్నారు. సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకే ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు పందిరి గీతా రమేష్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, పాటి మాధవరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, గుండెబోయిన సైదులు, వనమా వెంకటేశ్వర్లు, దాసరి నర్సింహ, చిత్రగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి మద్దతుగానే బీఆర్ఎస్‌లో చేరికలు

కేతేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు మద్దతుగానే ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం కేతేపల్లి మండలంలోని కొండకిందిగూడెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సర్పంచ్ గోలి మంజుల వేణుమాధవరెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో నర్సింగ్ నాగయ్య, టంగుటూరి రవి, బెజవాడ వెంకన్న, శ్రీను, బుచ్చయ్య, నర్సింగ్ భిక్షమయ్య, గరిక వెంకన్న, నర్సింగ్ సైదులు, సతీష్, రాచకొండ సైదులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ బంటు మహేందర్, ఉప సర్పంచ్ పెరిక ప్రభాకర్, బొప్పని సురేష్, బొజ్జ అరవింద్ పాల్గొన్నారు.

చండూరులో స్పోర్ట్స్ క్యాంప్

చండూరు : మున్సిపాలిటీ కేంద్రంలోని డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో ఈ నెల 13 నుంచి 23 వరకు ఉచితంగా స్పోర్ట్స్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 7659061745, 9704604804, 9440950829 నంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు యువకులకు, కరాటే, వాలీబాల్, బాస్కెట్‌బాల్, క్రికెట్, రైఫిల్, తైక్వాండో, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, త్రోబాల్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, యోగా పోటీల్లో నిపుణులైన కోచ్‌లతో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

ఉచితంగా సరుకుల పంపిణీ


సరుకులు అందజేస్తున్న సూర్యప్రకాష్

మునుగోడు : ఆకలితో అలమటిస్తున్న మండలంలోని పలువురు నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కందుల సూర్యప్రకాష్‌గౌడ్ శుక్రవారం 9 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా అందజేశారు. మునుగోడు మండలంలోని చల్మెడ, కొంపల్లి, కోతులారం గ్రామాలకు చెందిన నిరుపేదలకు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంక రాజయ్య, జీడిమట్ల వెంకటయ్య, సురేష్, నర్సింహ, కందుల లింగరాజు, శివశంకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీల ఎన్నిక

నార్కట్‌పల్లి : మండలంలోని నక్కలపల్లి, బెండల్‌పహడ్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, నక్కలపల్లి గ్రామ శాఖ గౌరవ అధ్యక్షుడిగా దొంతరబోయిన నర్సయ్య, అధ్యక్షుడిగా మాతంగి యాదయ్య, ఉపాధ్యక్షులుగా గండికోట మధు, గద్దగూటి నరేష్, బండారి సత్యనారాయణ, బండారు లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా దొంతరబోయిన విద్యాసాగర్, బెండల్‌పహడ్ గ్రామ గౌరవ అధ్యక్షుడిగా తొడుసు వీరయ్య, అధ్యక్షుడిగా లోడంగి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బండారు ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జిల్లాల శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా వంగాల యాదయ్య, కోశాధికారిగా గోలి జాన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడిగా కొనతం రాంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కందాల సాయిచరణ్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దుండగుల వెంకటేష్, గద్దగూటి మహేందర్, వడ్డే భూపాల్‌రెడ్డి, సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, కందాల వెంకట్‌రెడ్డి, శ్రీపతి గణేశ్, పల్లె నరేందర్‌రెడ్డి, బొడిగె స్వామి తదితరులు ఉన్నారు.

ఎన్నికల నియమావళి బేఖాతరు


కలెక్టర్ ఆదేశాల అనంతరం తిప్పలమ్మగూడెం వద్ద పోస్టర్లు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

రామగిరి(నల్లగొండ) : ఎన్నికల కోడ్ వచ్చి నాలుగు రోజులు గడుస్తున్నా తిప్పర్తి మండలంలోని పలు గ్రామాల్లో సిబ్బంది ఎన్నికల నియమావళి పాటించడం లేదు. ఓటర్లను ప్రభావితం చేసే వాల్‌పోస్టర్లు కనిపిస్తూనే ఉన్నాయి స్వయంగా కలెక్టర్ పరిశీలించి హెచ్చరించడంతో శుక్రవారం గ్రామ పంచాయతీ సిబ్బంది హుటాహుటిన అన్ని పార్టీలకు సంబంధించిన పోస్టర్లు, వాల్ రైటింగ్‌లను తొలగించారు.

'మాయమాటలు నమ్మి మోసపోవద్దు'

నల్లగొండ టూటౌన్ : ఎన్నికలు సమీపిస్తున్నందున ఓట్ల కోసం వచ్చే నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ అసమ్మతి నేత పిల్లి రామరాజుయాదవ్ అన్నారు. శుక్రవారం నల్లగొండలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నల్లగొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. నల్లగొండ నియోజకవర్గం ఒకరిద్దరి నాయకుల జాగీరు కాదన్నారు. బీసీలను అవహేళన చేసేవారికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు.

కలిసికట్టుగా పనిచేసి గులాబీ జెండా ఎగురవేద్దాం

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి


నల్లగొండ టూటౌన్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరం కలిసికట్టుగా పనిచేసి నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దామని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ మండలాల ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నంబర్‌వన్‌గా నిలబెట్టామని, చేసిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి తనను భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత కార్యకర్తలందరూ తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా నల్లగొండ పట్టనంలోని ఆరో వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపీపీ కరీంపాషా, జెడ్పీటీసీ వెంకటేశం, వివిధ మండలాల పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పలుచోట్ల మద్యం, నగదు పట్టివేత


నల్లగొండ రూరల్ : వాహనాలను తనిఖీ చేస్తున్న నల్లగొండ ఆర్డీఓ రవి

కనగల్ : మండలంలోని దర్వేశిపురం, చర్లగౌరారం గ్రామాల్లోని బెల్ట్‌షాపులను శుక్రవారం ఎస్ఐ అంతిరెడ్డి తనిఖీ చేశారు. దర్వేశిపురం గ్రామానికి చెందిన మాద నర్సింహ బెల్ట్ షాపును తనిఖీ చేయగా 30 బీర్లు, చర్లగౌరారం గ్రామానికి చెందిన కారింగు సత్తయ్య నుంచి 36 బీర్లు, అదే గ్రామానికి చెందిన చనగోని శ్రీనుకు చెందిన దుకాణం నుంచి 24 బీర్లు, 8 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వాహనాల తనిఖీ

నల్లగొండ రూరల్ : ఎన్నికల కోడ్ నేపథ్యంలో నల్లగొండ ఆర్డీఓ రవి నల్లగొండ మండలంలోని ముశంపల్లి–నల్లగొండ రోడ్‌లో రసూల్‌పురం వద్ద ఆటోలను తనిఖీ చేశారు. ఆయనవెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

చిట్యాల : పట్టణంలోని వనిపాకల రోడ్డులో ఓ కిరాణ దుకాణంలో నిల్వ చేసిన మద్యం సీసాలను గురువారం రాత్రి పట్టుకున్నట్లు చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి శుక్రవారం తెలిపారు. చిట్యాల పట్టణంలోని వనిపాకల రోడ్డులో లక్ష్మీ తిరుపతమ్మ కిరాణం దుకాణంతోపాటు మద్యం బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు దుకాణంలో గురువారం రాత్రి తనిఖీలు చేయగా సుమారు రూ.13,770 విలువ గల మద్యం సీసాలు లభించినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నగదు పట్టివేత

చిట్యాల పట్టణంలోని జాతీయ రహదారిపై శుక్రవారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో లక్షా తొంబై వేల నగదు పట్టుకున్నట్లు చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు. విజయవాడ వైపు నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ప్రయాణికుడు గంగవరపు జకరయ్య వద్ద లక్షా తొంబై వేల నగదు లభ్యమైంది. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఆ నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చండూరు : గట్టుప్పల్, చండూరు మండలాల్లో పోలీసులు శుక్రవారం బెల్టు షాపులపై దాడులు నిర్వహించారు. బంగారిగడ్డ గ్రామంలో ఓ బెల్టు షాపులో సుమారు రూ.11,982 విలువ గల మద్యం పట్టుకున్నారు. అదేవిధంగా గట్టుప్పల్ మండల కేంద్రంలో రెండు షాపుల పై దాడులు నిర్వహించి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఉప్పు సురేష్‌కుమార్ తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే ఫిర్యాదు చేయండి


నార్కట్‌పల్లి : అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సైదాబాబు

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే 08681-246191 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు అన్నారు. చండూరులోని ఎన్నికల కార్యాలయంలో శుక్రవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. డబ్బు, మద్యం సరఫరా, బ్యాంకు లావాదేవీలు, వాహనాల్లో వస్తువుల తరలింపుపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. నియోజకవర్గంలోని 7 మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో 9 ఎంసీసీ టీంలు, 4 ఎఫ్ఎస్‌టీ టీంలు పనిచేస్తున్నాని తెలిపారు. నియోజకవర్గంలో 2,48,474 మంది ఓటర్లు ఉన్నారన్నారు.

నార్కట్‌పల్లి : ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని నార్కట్‌పల్లి ఎస్ఐ సైదాబాబు అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో అన్ని పార్టీల నాయకులు, ప్రజలతో ఎన్నికల నియమావళి, పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించినట్లయితే చర్యలు తప్పవన్నారు. సర్పంచ్ పుష్పలతశంకర్, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, మార్కెట్ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, ఉప సర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేముల వీరేశం గెలుపును కాంక్షిస్తూ పాదయాత్ర

కేతేపల్లి : నకిరేకల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని కాంక్షిస్తూ కేతేపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన పొడేటి సింహాద్రి శుక్రవారం పాదయాత్ర ప్రారంభించారు. ఉప్పలపహాడ్ బంగారు మైసమ్మ గుడి నుంచి సింహాద్రి ఎర్రవరం వరకు పాదయాత్ర కొనసాగించనున్నట్లు తెలిపారు.

సీఎం సభా స్థలం పరిశీలన

మునుగోడు : ఈ నెల 26న మునుగోడులో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభకు స్థలాన్ని నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. చౌటుప్పల్ రోడ్డులోని ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో గల వ్యవసాయ భూమిలో సభ ఏర్పాటుకు అనువుగా ఉందని గుర్తించారు. అదేవిధంగా గత ఉప ఎన్నిక సందర్భంగా ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించారు. ఆయన వెంట చండూరు సీఐ వెంకటయ్య, మునుగోడు ఎస్.ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మునుగోడు మండలంలోని పలు గ్రామాల కార్యకర్తలతో మునుగోడులో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి ఓట్లు వేసే విధంగా చొరవ చూపాలన్నారు. మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేసేందుకు కార్యకర్తలు ఐక్యం కావాలని కోరారు. అధికంగా ఓట్లు వేయించిన కార్యకర్తలకు స్థానిక సంస్థల్లో మంచి పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, బొడ్డు నాగరాజుగౌడ్, రావిరాల కుమారస్వామి, యడవల్లి సురేష్, అలవాల వెంకన్న, రాజు, పాలకూరి రాము, ప్రణయ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


నకిరేకల్ : పరామర్శిస్తున్న గంగాధర్‌రావు

నకిరేకల్ : మండలంలోని మర్రూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చిలుకూరి పవన్ అనారోగ్యంతో బాధపడుతుండతో శుక్రవారం బీజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట భీమనపల్లి సతీష్‌గౌడ్, పుట్ట భాస్కర్, జానయ్య, సైదులు, నగేష్, యాదయ్య, చింటూ, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

కనగల్ : అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ.20 వేల ఆర్థికసాయం అందించారు. లింగాలగూడెం గ్రామానికి చెందిన గన్నెబోయిన లింగయ్య అనారోగ్యానికి గురికావడంతో ఆపరేషన్ అయింది. విషయం తెలుసుకున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.10 వేలను స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. అదేవిధంగా బోయినపల్లి గ్రామానికి చెందిన జెట్టి నగేష్ కుమారుడు తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలగోని అంజయ్య, నూనె సైదులు తదితరులు పాల్గొన్నారు.

అమృత్ కలశ యాత్ర

రామగిరి(నల్లగొండ): ఎన్జీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అమృత్ కలశ యాత్ర నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఒక పాత్రలో బియ్యం, మరో పాత్రలో మట్టిని సేకరించారు. ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ మునీర్, అకడమిక్ కో ఆర్డినేటర్ వి.శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ.యాదగిరిరెడ్డి, ఎం.వెంకటరెడ్డి, ఎన్.వేణు, ఎస్.యాదగిరి, జి.భాగ్యలక్ష్మి, కె.శివరాణి, లైబ్రేరియన్ ఏ.దుర్గాప్రసాద్, పీడీ కె.మల్లేష్ పాల్గొన్నారు.

పూలు అమ్ముకునే వారిపై ట్రాఫిక్ పోలీసుల జులూం

నల్లగొండ క్రైం : బతుకమ్మ పండుగ సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్‌లో పూలు అమ్ముకునే వారిపై ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం జులూం ప్రదర్శించారు. పూలను తూకం వేసే కాంటాను తీసుకుని పోలీస్ వాహనాల్లో వేశారు. రోడ్లపై పూలు అమ్మడం వల్ల వాహనదారులకు ఇబ్బందిగా మారిందని వారిని దూషించారు. ముందస్తుగా చెబితే తాము క్లాక్‌టవర్ సెంటర్‌లో ఖాళీ స్థలంలో పూలు అమ్ముకునే వారమని, పూలు పోసిన తర్వాత తొలగించాలని జులూం చేయడం ఏంటని వారు ట్రాఫిక్ పోలీసులను ప్రశ్నించారు. పోలీస్‌లు పూల వ్యాపారుల నుంచి తూకం కాంటాలను తీసుకుని పోలీస్ వాహనాల్లో వేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

కట్టంగూర్ : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దైద రవీందర్ అన్నారు. శుక్రవారం కట్టంగూర్ మండలంలోని బొస్కర్లబాయిగూడెంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీ మారినప్పటి నుంచి నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చానని తెలిపారు. పార్టీకి సేవ చేసిన వారిని అధిష్టానం గుర్తిస్తుందని తనకు నమ్మకం ఉందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాద లింగస్వామి, కిరణ్, కత్తుల చంద్రశేఖర్, గాదెపాక నరేష్, కత్తుల రాజశేఖర్, ఆకారపు పరుశురాం, సందీప్, శంకర్, గణేశ్, హరికృష్ణ పాల్గొన్నారు.

ప్రచార కరపత్రాలు విడుదల

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని సాయి ఆలయంలో ఈ నెల 15 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల ప్రచార కరపత్రాలను శుక్రవారం ఆలయ ట్రస్ట్ చైర్మన్ కాసం లింగయ్య, ప్రధాన కార్యదర్శి బొల్లం సత్తయ్యయాదవ్ విడుదల చేశారు.

పాఠశాలలు, కళాశాలల్లో బతుకమ్మ వేడుకలు


ఎన్జీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


నల్లగొండ : అరబిందో పబ్లిక్ స్కూల్లో ..


నల్లగొండ : సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ..


నల్లగొండ : విపస్య స్కూల్లో బతుకమ్మ వేడుకలు


చిట్యాల : గ్రీన్ గ్రోవ్ స్కూల్‌లో ..